క్లుప్తంగా

అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చౌటుప్పల్ : అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నర్సింహా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. బీజేపీ మున్సిపల్ కమిటీ అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాల భూపాల్‌రెడ్డి, కట్ట కృష్ణ, ఊడుగు వెంకటేశం, వనం ధనుంజయ్య, కడారి అయిలయ్య,అమృతం దశరథ, ఊడుగు శ్రీశైలం, కంచర్ల వెంకట్‌రెడ్డి, వరగంటి భాను ప్రసాద్, వంగాల రమాకాంత్, హరికృష్ణ, వెంకటేశం,అప్పం మదుసూధన్ పాల్గొన్నారు.

గుండెపోటుతో న్యాయవాది పొన్నం వేణుమాధవ్ మృతి

భువనగిరిటౌన్ : జిల్లా కోర్టులో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్న పొన్నం వేణుమాధవ్(61) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. వివరాల ప్రకారం.. పొన్నం వేణుమాదవ్ రోజు మాదిరిగానే కోర్టు విధులకు హాజరయ్యారు. సాయంత్రం సమయంలో గుండెపోటు రావడంతో వేణుమాదవ్ కోర్టు కుప్పకులిపోయారు. వెంటనే ఆయనను ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరిక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఆయన మృతి పట్ల పలువురు న్యాయవాదులు సంతాపం తెలిపారు.

గుర్తు తెలియని కారు ఢీకొని ఒకరికి గాయాలు

చౌటుప్పల్ రూరల్: గుర్తు తెలియని కారు ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన బుధవారం మండలంలోని అస్నోనిగూడెం గ్రామ పరిధిలో మంగళవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జైకేసారం గ్రామానికి చెందిన పాదుగు భిక్షపతి(56) రామన్నపేట మండలంలో ఎల్లంకి గ్రామానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి బైక్‌పై వస్తుండగా ఎదురుగా గుర్తు తెలియని కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో భిక్షపతి తలకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌కు తరలించారు.బాధితుడి కుటంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ జి.మన్మధకుమార్ తెలిపారు.

మాజీ ఉప సర్పంచ్‌కు ఎమ్మెల్యే పరామర్శ

చౌటుప్పల్ : ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న చిన్నకొండూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ తీగుళ్ల చంద్రయ్యను బుధవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్‌చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మెండు భాస్కర్‌రెడ్డి కి..

రాజాపేట : మండంలోని బసంతపురం గ్రామానికి చెందిన కోమటిరెడ్డి యువసేనా రాష్ట్ర అధ్యక్షుడు మెండు భాస్కర్‌రెడ్డి సతీమణి స్వప్న ఇటీవల మృతి చెందింది. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి బుధవారం భాస్కర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోళ్ల కొండల్ రెడ్డి, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణకు తరలిరావాలి

వలిగొండ : భువనగిరి పట్టణంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో ఈ నెల 19న నిర్వహించనున్న పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహావిష్కరణను తరలిరావాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య అన్నారు. బుధవారం మండలకేంద్రం, మండలంలోని గోకారం గ్రామాల్లో అమరజీవి చెర్క జగన్నాథం, వేముల మహేందర్ కుటుంబ సభ్యులను కలిసి విగ్రహావిష్కరణ ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో సిర్పంగి స్వామి, తుర్కపల్లి సురేందర్, శ్రీనివాస్, సురేష్, నారాయణ,వేముల లక్ష్మయ్య, పబ్బు నరసింహ, పబ్బు యాదగిరి, దేశపాక బాబు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

రామన్నపేట : బీజేపీ మండల కమిటీని బుధవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు బండ మధుకర్‌రెడ్డి ప్రకటించారు. బీజేపీ మండల కమిటీ ఉపాధ్యక్షులుగా కంభంపాటి శివరంజన్, వనం సద్గుణ, బట్టె రమేష్, గజ్జల రాము, ప్రధాన కార్యదర్శులుగా జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, కార్యదర్శులు గన్నెబోయిన మధు, బందెల శివ, బాత్క నరేష్ రేపాక లింగస్వామి, కోశాధికారిగా గురుకు జ్యోతి, సభ్యులుగా పెండెం శ్రీను, కేశిడి నవీన్, రచ్చ ఆనంద్, పోలాస ఉపేందర్ చారి, వలమల్ల మహేష్, రాపోలు విశ్వనాథం, మంద యాదగిరి, చిల్ల నరేష్, బెల్లి సరిత, బత్తుల నరేష్, గందగట్ల నారాయణ, ఎన్నం భాస్కర్, భైరబోయిన రమేష్, చిన్నపాక స్వామి, గన్నెబోయిన నవీన్, బండమీది సుధాకర్, కన్నెబోయిన నరేష్, కంబాలపల్లి సైదులు, తునికి కుసుమ, బండ మానస, రచ్చ ఆనంద్, ముగ్గు నర్సింహ, బాణాల దామోదర్ రెడ్డి, సీహెచ్ బాబు, వీరమ్లల్ల సత్యనారాయణ, మల్లెబోయిన సతీష్ ఎన్నుకున్నారు. వీరందరికీ నియామక పత్రాలు అందజేశారు.

వేసవి శిబిరం.. పిల్లలకు ఆహ్లాదం

- నేటి నుంచి వేసవి శిక్షణ శిబిరాలు
- జిల్లాలో 50 ప్రభుత్వ పాఠశాలల్లో క్యాంప్‌లు ఏర్పాటు
- నెలాఖరు వరకు ఇండోర్ గేమ్స్‌పై శిక్షణ
- ఒక్కో పాఠశాలకు రూ.50వేలు మంజూరు
- ప్రతిభకు మెరుగులు.. చెడు అలవాట్ల నియంత్రణే లక్ష్యం



యోగా సాధనలో మాసాయిపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు (ఫైల్)

ఆలేరు : వేసవి సెలవుల్లో కొందరు పిల్లల ఈత సరదా కోసం, అలాగే బైక్‌లు నడుపుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడి మృత్యువాత పడుతున్నారు. సెలవుల్లో పిల్లలపై తల్లిదండ్రులు దృష్టిపెట్టకపోవడంతో సెల్‌ఫోన్ విచ్చలవిడి వినియోగంతో చెడు మార్గం పడుతున్నారు. ఇంకొందరు పిల్లలు వివిధ క్రీడలపై ఆసక్తి ఉన్నా ఎండలకు భయపడి వాటిని నేర్చుకోలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో వారి ప్రతిభకు మెరుగులు పెట్టేలా.. వారు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా విద్యాశాఖ గురువారం నుంచి ఈనెలాఖరు వరకు వేసవి శిబిరాల నిర్వహించాలని ఏర్పాట్లు చేసింది. ఈ శిబిరాల్లో చిన్నారులకు వివిధ క్రీడల్లో శిక్షణతోపాటు ఇతర అంశాలపై అవగాహన కల్పిస్తారు. పిల్లల్లో చెడు అలవాట్లను నియంత్రించి వారిలో దాగిన ఉన్న ప్రతిభను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ శిబిరాలు కొనసాగనున్నాయి.

ఎంపిక చేసిన పాఠశాలల్లోనే..

జిల్లాలో మండలానికి దాదాపు మూడు చొప్పున ఎంపిక చేసిన 50 ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి శిబిరాలు నిర్వహించాలని ఆయా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు, మండల విద్యాధికారులకు విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఆయా మండల అధికారులు పాఠశాలల నిర్వాహకులతో కలిసి శిక్షణ శిబిరాల ఏర్పాట్లను సిద్ధం చేశారు. శిబిరాల్లో క్యారమ్స్, చెస్‌తోపాటు ఆర్ట్స్, డ్రాయింగ్, యోగా,ధ్యానం, ఆంగ్ల భాషా తదితర వృత్తి నైపుణ్యాల అంశాలతోపాటు పలు ఇండోర్ గేమ్స్‌పై పిల్లలకు శిక్షణ ఉంటుంది.

14ఏళ్ల లోపు పిల్లలకే..

6నుంచి 9వ తరగతి చదువుతున్న 14ఏళ్లలోపు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పిల్లలను శిబిరాల్లో చేర్చుకుంటారు. ఈ వయస్సు ఉన్న ప్రభుత్వేతర పాఠశాలల పిల్లలూ శిబిరంలో చేరవచ్చు. ఉదయం 8గంటలకు మొదలై 11గంటల వరకు శిబిరాలు కొనసాగుతాయి. ఒక్కో పాఠశాలలో నలుగురుకు మించకుండా ఆయా అంశాల్లో నిపుణులైన ట్యూటర్లు, వలంటీర్లను నియమించారు. ఒక్కొక్కరికి రూ.3వేల చొప్పున గౌరవ వేతనం చెల్లిస్తారు. పిల్లలకు పాలు, గుడ్లు, అరటిపండు, ఇండ్లీ, వడ ఇలా రోజుకో రకం స్నాక్స్ అందిస్తారు. ఇందుకు ఒక్కొక్కరికి రూ.15 చొప్పున ఖర్చు చేస్తారు.

రూ.25 లక్షల నిధులు మంజూరు



“శిబిరాల నిర్వహణకు ఒక్కొక్క పాఠశాలకు రూ.50వేల చొప్పున మొత్తం రూ.25లక్షల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులు ఆయా పాఠశాలల ఖాతాల్లో జమ అయ్యాయి. వీటితో అవసరమైన క్రీడా సామగ్రి కొనుగోలు చేస్తారు.

– సత్యనారాయణ, డీఈఓ, యాదాద్రిభువనగిరి జిల్లా

సద్వినియోగం చేసుకోవాలి



“క్యారమ్స్, చెస్‌తోపాటు ఆర్ట్స్, డ్రాయింగ్, యోగా,ధ్యానం , ఆంగ్ల భాషా తదితర వృత్తి నైపుణ్యాలు పెంచేలా శిక్షణ ఇస్తాం. పిల్లల మానసిక వికాసానికి దోహదపడేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ శిక్షణ శిబిరాలను నిర్దేశించిన వయసు ఉన్న పిల్లలు సద్వినియోగం చేసుకోవాలి.

–దశరథరెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ,యాదాద్రిభువనగిరి జిల్లా

వైభవంగా మారెమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం



పూజలు చేస్తున్న చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీ మారెమ్మతల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు బుధవారం కొనసాగాయి. వేడుకలో మాజీఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో ఉత్సవ కమిటీ చైర్మన్ ఎడ్ల నరేందర్‌రెడ్డి, కోశాధికారి మదూరి నర్సింహారావు మాజీసర్పంచ్‌లు ఎడ్ల మహేందర్‌రెడ్డి, తాళ్లపల్లి సత్తిరెడ్డి మాజీఎంపీటీసీలు తాటిపాముల శేఖర్ గౌడ్, బర్ల బాబురావు, ఎర్రోళ్ల నర్సింహ, మాజీ ఉప సర్పంచ్ పోచబోయిన నర్సింహ, కమిటీ సభ్యులు కర్రె రమేష్, ఆవనగంటి లింగస్వామి, గోదుమల చంద్రప్ప, దొమ్మాటి లింగారెడ్డి, పున్న వెంకటేశం, ఎడ్ల క్రిష్టారెడ్డి, పర్నె మాధవరెడ్డి, వరికుప్పల సత్యనారాయణ, బాబురావు, వనం సత్తయ్య, పాశం సతీష్, పోచబోయిన జంగయ్య, మల్లేశం, సాగర్ల సైదులు, కరెకంటి వెంకటేశం పాల్గొన్నారు.

నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్

మోత్కూరు : తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్ అన్నారు. తాగునీటి సరఫరాపై మున్సిపల్ సిబ్బందితో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పైప్‌లైన్ లీకేజీలు ఏర్పడకుండా చూడాలన్నారు. మోటార్లు కాలిపోయిన వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా కాటమయ్య బోనాలు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో బుధవారం కాటమయ్య బోనాల వేడుకను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు పసుపు కుంకుమలతో అలంకరించిన బోనాలను డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా తీసుకువెళ్లి స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. తాటిపాముల నవీన్‌కుమార్ భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో కౌండిన్య యువజనసంఘం అధ్యక్ష కార్యదర్శులు తాటిపాముల శివక్రిష్ణ, కిరణ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ తాటిపాముల శేఖర్‌గౌడ్, లింగయ్య, జెన్నయ్య, అంజయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.



బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి



మోత్కూరు : ధాన్యం పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం అదనపు కలెక్టర్ వీరారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి ఇప్పటి వరకు ధాన్యం ఎగుమతి అయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తూకం వేయకుండా ధాన్యం రాశులను వెంటనే తూకం వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి. లావణ్య, ఆర్‌ఐ వై. మల్లిఖార్జునరావు, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జ్ సోలిపురం అరుణ, వేముల నర్సింహ, పాశం సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామంలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం అదనపు కలెక్టర్ వీరారెడ్డి తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ఎగుమతులు, దిగుమతులు ఎలా ఉన్నాయని నిర్వాహకులను, రైతులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తూకాలలో జాప్యం లేకుండా చూడాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ ఎం.ఉపేందర్, గిర్దవార్ సుమన్, ఏఈఓ అంబటి వేణు, సెంటర్ ఇన్‌చార్జ్ తదితరులు ఉన్నారు.

అడ్డగూడూరు : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాల అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మండలంలోని మానాయికుంట గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. లారీల కొరతతో కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు నిల్వం ఉంటున్నాయని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. లారీలు త్వరితగతిన తెప్పించి నిల్వ ఉన్న ధాన్యం ఎగుమతయ్యేలా చూడాలన్నారు. రైస్ మిల్లులకు ఎగుమతి చేసిన ధాన్యం లారీలను త్వరగా అన్‌లోడ్ అయ్యేవిధంగా చూడాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ శేషగిరి రావు, డిప్యూటీ తహసీల్దార్ నర్సింహారావు, ఆర్‌ఐ ఉంపేదర్, సీఈఓ వెంకటేశ్వర్లు, ఏఈఓ నవనీత, సర్వేర్ శ్రీకుమార్ పాల్గొన్నారు.

నూతన నాలుగు లేబర్‌కోడ్‌లు రద్దుచేయాలి



వలిగొండ : పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు



మోత్కూరు : పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వలిగొండ : కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దుచేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మెలో కార్మికుల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాధారపు మల్లేశం, కొండే నరసింహ, యాదయ్య, శంకర్, నరసింహ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

మోత్కూరు : ప్రభుత్వం హమాలీల కారర్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పార్‌బాయిల్డ్ రైస్ మిల్లు హమాలీ కార్మికులతో కలిసి దేశ వ్యాప్త సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి కార్మికుల 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచే లేబర్ కోడ్‌లను తీసుక వచ్చిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కూరెళ్ల నర్సింహ్మ, వృత్తి సంఘాల నాయకులు వేముల భిక్షం, సామ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.కె.శ్రీను పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు కాపాడాలి

మోత్కూరు : గ్రామాల్లో ప్రభుత్వ భూములను కాపాడాలని బీజేపీ మండల అధ్యక్షుడు గూడె మధుసూదన్ యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ భూములను సర్వే చేసి గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో బిజెపి మాజీ మండల ప్రధాన కార్యదర్శి రాదారపు మల్లేశం, గుంటి సతీష్, లేలెల్ల బాలనర్సయ్య, నల్లపోగుల వెంకటేష్, బత్తిని సతీష్, నాయిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పొలాల్లో ఎగిసిన మంటలు

గుండాల : మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలోని చెరువు వెనుక గల పొలాల్లో మంటలు ఎ గిసిపడిన సంఘట న బుధవారం జరిగింది. వివరాల ప్రకారం...గ్రామంలో చెరువు వెనుక గల పొ లాల్లో ఉన్న వరికొయ్యలకు ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. స్థానికులు మోత్కూరు అగ్నిమాపక కేంద్రం సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలార్పారు

పలుగు, పార పట్టిన ఎమ్మెల్యే మందుల సామేల్



ఉపాధిహామీ పనులు చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు : మండలంలోని ధర్మారం గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పలుగు, పార పట్టి కూలీలతో కలిసి పనులు చేశారు. అనంతరం గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్లను పరిశీలించారు. ఆయన వెంట మాజీ ఉప సర్పంచ్ గంగరాజు, నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

పంటల మార్పిడితో అధిక దిగుబడులు సాధించొచ్చు



తుర్కపల్లి : కరపత్రాలను చూపిస్తున్న శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు



బొమ్మలరామారం : పెద్ద పర్వతాపూర్‌లో కరపత్రం విడుదల చేస్తున్న శాస్త్రవేత్తలు, రైతులు



భూదాన్‌పోచంపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ మల్లయ్య

తుర్కపల్లి : పంట మార్పిడితో అధిక దిగుబడి సాధించొచ్చని ఉద్యాన శాస్త్ర విభాగం సహయ అచార్యులు డాక్టర్ కె.చైతన్య తెలిపారు. మండలలోని కొండపూరం, గోపాలపూరం గ్రామాలలో బుధవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల మార్పిడి విధానం తో నేల సారం పరిరక్షించబడుతుందన్నారు. పరిమిత నీటితో సాగు చేయవచ్చన్నారు. అనంతరం పంటల సాగు విధానం పై అవగాహన కల్పించారు. వ్యవసాయ సాగులో మెలుకువలకు సంబంధించి పాటించాల్సిన నియామలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ర మ్యశ్రీ, విక్రమ్, స్వప్న, రాజ్‌గురు, అరుణకుమారి, అనీల కుమారి, సౌమ్య, చందన, ఉమాశ్రీ, ఏఈ ఓలు పృథ్వీరాజ్, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

యూరియా వాడకాన్ని తగ్గించాలి

భూదాన్‌పోచంపల్లి : సాగులో యూరియా, ఫాస్పరస్ వాడకాన్ని తగ్గించాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ మల్లయ్య అన్నారు. బుధవారం మండలంలోని జూలూరు గ్రామంలోని రైతువేదిక భవనంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల మార్పిడి విధానం, పచ్చిరొట్ట ఎరువులు, సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలన్నారు. అనంతరం వ్యవసాయ శాస్త్రవేత్తలు మమత, లక్ష్మణ్, లాలాయాదవ్‌లు వ్యవసాయ యాంత్రీకరణ పథకంపై అవగాహన కల్పించారు. వ్యవసాయ సాగులో మెలుకువలకు సంబంధించి పాటించాల్సిన నియామలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ శైలజ, ఏఈఓలు శ్వేత, రైతులు పాల్గొన్నారు.

రైతులు సేంద్రియ వ్యవసాయం చేయాలి

బొమ్మలరామారం : రైతులు సేంద్రియ వ్యవసాయం చేయాలని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు శకుంతల దేవి, తేజశ్విని, ఉపేందర్ రెడ్డి, శ్వేత, లక్ష్మిపూజ, భారతి అన్నారు. మండలంలోని మైలారంకింది తండా, పెద్ద పర్వతాపూర్, మల్యాల గ్రామాల్లో బుధవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. సాగునీరు, ఎరువుల యాజమాన్యం, పంట మార్పిడిపై అవగాహన కల్పించారు. ఎరువులు, విత్తనా లు, పురుగు మందులు కొనుగోలు అనంతరం రశీదులు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. వ్యవసాయ సాగులో మెలుకువలకు సంబంధించి పాటించాల్సిన నియామలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ శాంతి నిర్మల, పీఏసీఎస్ గూదే చైర్మెన్ బాల్ నర్సింహ, హార్టికల్చర్ అధికారి మాధవి, ఏఈఓలు వెంకటేష్, మౌనిక రెడ్డి, వెంకటలక్ష్మి, రాజశేఖర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత



రాజాపేట : ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

రాజాపేట : మండలంలోని నెమిల గ్రామానికి చెందిన కోకట్ల నర్సింహులు ఇటీవల మృతి చెందాడు. బుధవారం 2005-2006 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.32 వేలను ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నకీర్త కనక రాజు, నర్సింహులు, శ్రీను, భాస్కర్, మధు, డీలర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సీరటి సీమోన్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి బుధవారం మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి రూ.5 వేలు, 2005-06 పదవ తరగతి పూర్వ విద్యార్థులు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కుల భిక్షమయ్య, మాజీ ఎంపీటీసీ కొర్న నరేష్, కొండయ్య, పొన్నగాని సమ్మయ్య, వంగూరి అనిల్, పురుగుల మత్స్యగిరి, నర్సయ్య, ఎల్లయ్య, దిలీప్, మనోజ్, సందీప్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామానికి చెందిన నాగపురి శ్రీను మృతి చెందాడు. కాంగ్రెస్ జిల్లా నాయకురాలు కర్నె జ్యోతి వీరేశం బుధవారం శ్రీను మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ధనమ్మ, మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సూరారం నవీన్, సజ్జనం సుధాకర్, గుండు రమేష్, బెజగం సత్తమల్లు, రాజయ్య, బెజగం వెంకన్న, నాగపూరి చంద్రయ్య, నాగపూరి వెంకన్న, సజ్జనం రవి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఓవర్‌హెడ్ ట్యాంక్



కప్రాయపల్లిలో శిథిలావస్థకు చేరిన ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్



పెచ్చులూడి చువ్వలు తేలిన స్లాబ్



దెబ్బతిన్న పిల్లర్

ఆత్మకూరు(ఎం): మండలంలోని కప్రాయపల్లి గ్రామంలో గల ఓవర్ హెడ్ ట్యాంక్ శిథిలావస్థకు చేరింది. 35 ఏళ్ల క్రితం 75 వేల లీటర్ల సామర్థ్యంతో ఈ ట్యాంక్‌ను నిర్మించారు. ప్రస్తు తం ఈ ట్యాంక్ శిథిలావస్థకు చేరి ప్రమాదకర స్థితికి చేరింది. ఎప్పుడు కూలుతుందోనని ట్యాంక్ చుట్టు ఉన్న ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియజేసినా పట్టించుకో లేదని పలు వురు వాపోతున్నారు. ఇప్పటికై నా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న ట్యాంకును తొలగించి అదే స్థలంలో నూతన ఓవర్ హెడ్ ట్యాంక్‌ను నిర్మించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

భువనగిరి : ధ్యానంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని హార్ట్ ఫుల్ నెస్, శ్రీరామ చంద్ర మిషన్ సంస్థల నిర్వాహకులు నిర్వహకులు వనమాలి సోమేశ్వరీ, నర్సింహా చారి, నవీన్‌కుమార్‌లు అన్నారు. ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు బుధవారం మండల కేంద్రంలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో నిర్వహించనున్న ఉచిత ధ్యాన శిబిరానికి సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత ధ్యాన శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలేశ్వర్, కృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

వలిగొండ : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య అన్నారు. బుధవారం మండలంలోని నర్సాపురంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం నర్సాపురం గ్రామ శాఖను ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా నార్కట్‌పల్లి మత్స్యగిరి, సహాయ కార్యదర్శిగా ఓర్సు స్వామి, కార్యవర్గ సభ్యులుగా ఎల్లంకి మహేష్, కూరెల్ల దేవేందర్, వడ్డేపల్లి లక్ష్మమ్మ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న సూర్యనారాయణరెడ్డి, పడాల శ్రీనివాస్

భువనగిరి : సీబీఎస్‌ఈ పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన పట్టణంలోని జీనియస్ హైస్కూల్ విద్యార్థులను బుధవారం ఆ పాఠశాల కరస్పాడెంట్ స్యూనారాయణరెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పడాల శ్రీనివాస్, డైరెక్టర్ తోట శ్రీధర్, ప్రిన్సిపల్ స్వర్ణలత, పీఈటీలు శ్రీకాంత్, కృష్ణకుమార్, ఉపాధ్యాయులు విజయ, లావణ్య, కీర్తి, రాజేశ్వరీ, సౌజన్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.